## ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలి

● కలెక్టర్ హనుమంత్ కొండిబా



అరోరా కళాశాలలో స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ హనుమంత్ కొండిబా

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 14 : అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని కలెక్టర్ జెండగె హనుమంత్ కొండిబా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సరైన పత్రాలు లేకుండా రూ.50వేలకు మించి నగదుతో ప్రయాణం చేయకూడదని సూచించారు. జిల్లాలో పోలీస్, ఎఫ్ఎస్‌టీ బృందాలు స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, వివాహం ఇతర అవసరాలకు తీసుకెళ్లే వారు సరైన పత్రాలతో నగదును తీసుకెళ్లాలని సూచించారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు పొందేందుకు సరైన ఆధారాలతో గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ జిల్లా సహకార అధికారి ఎన్.శ్రీనివాసరావు 91001 15660 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

### స్ట్రాంగ్‌రూమ్‌ల పరిశీలన

భువనగిరి కలెక్టరేట్ : పట్టణంలోని అరోరా కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ హాల్‌ను జిల్లా కలెక్టర్ జెండగే హనుమంత్ కొండిబా శనివారం పరిశీలించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్లు జి.వీరారెడ్డి, ఎ.భాస్కర్‌రావు, భువనగిరి ఆర్డీఓ పి.అమరేందర్, తాసీల్దార్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలంతా సీఎం కేసీఆర్ వైపే..

● భువనగిరి, ఆలేరులో 50వేల మెజార్టీతో గెలుస్తాం
● బీఆర్ఎస్ నేత చామల ఉదయ్‌చందర్‌రెడ్డి



ఉదయ్‌చందర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 14 : భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో 50వేల ఓట్ల భారీ మెజార్టీలతో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలువబోతున్నారని ఆ పార్టీ నాయకుడు చామల ఉదయ్‌చందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల మంత్రి కేటీఆర్ సంక్షేమంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన ఆయన శనివారం భువగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తాము నిర్వహించిన సర్వేలో ప్రజలు సీఎం కేసీఆర్ వైపే ఉన్నట్లు తేలిందన్నారు. త్వరలో కాంగ్రెస్ నుంచి పెద్ద ఎత్తున యువత బీఆర్ఎస్‌లో చేరుతారని చెప్పారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త చామల భానుచందర్‌రెడ్డి, యువజన నాయకులు మంద రఘుమారెడ్డి, ఎండీ జాకీర్, మధు, శ్రవణ్ ఉన్నారు.

## పోస్టల్ సేవింగ్ ఖాతాను సద్వినియోగం తీసుకోవాలి

● తపాలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్ నరహరి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సంతోష్‌నరహరి

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 14 : తపాల శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సేవింగ్ ఖాతాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోచంపల్లి తపాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పీకే సంతోష్ నరహరి అన్నారు. శనివారం పట్టణంలోని మార్కండేశ్వర ఆలయ ప్రాంగణంలో తపాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో నల్లగొండ సూపరింటెండెంట్ రఘునాథస్వామి, భువనగిరి ఏఎస్పీ భూమయ్య, ఆలయ చైర్మన్ బడుగు చండీకేశ్వర్ పాల్గొన్నారు.

## కట్టా శేఖర్‌కు ఓయూ డాక్టరేట్



కట్టా శేఖర్

వలిగొండ, అక్టోబర్ 14 : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కట్టా శేఖర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. సంస్కృతంలో సబ్జెక్టులో ప్రొఫెసర్ ముక్తావాణి పర్యవేక్షణలో చేసిన పరిశోధనలకుగాను డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసినట్లు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## స్కాలర్‌షిప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

రామగిరి, అక్టోబర్ 14 : ఇఖామత్ ఖాన బహదూర్ ఖాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అందించే స్కాలర్‌షిప్‌లను ముస్లిం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ ప్రతినిధులు సూచించారు. నల్లగొండలోని సంస్థ కార్యాలయంలో శనివారం 177 మంది ముస్లిం విద్యార్థులకు రూ.6లక్షల చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్, ఐబీసీ చానల్ ఎండీ ఏచూరి భాస్కర్, ఇదారా అధ్యక్షుడు జాహెద్ హుస్సేన్, ఉపాధ్యక్షుడు గులాం జిలానీ, కార్యదర్శి ముంతాజ్, అహ్మద్ కలీం, షాహీద్ అహ్మద్ , నుస్రత్ ఖాన్ పాల్గొన్నారు.

# దద్దరిల్లేలా ప్రజా ఆశీర్వాద సభ

**హాజరుకానున్న గులాబీ బాస్ కేసీఆర్**

● జూనియర్ కాలేజ్ మైదానంలో ముమ్మర ఏర్పాట్లు
● సభ సక్సెస్‌కు బీఆర్ఎస్ ప్రత్యేక ప్రణాళిక
● స్వచ్ఛందంగా వచ్చేందుకు సిద్ధమవుతున్న జనం
● విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పైళ్ల పిలుపు



సభా స్థలి వద్ద జరుగుతున్న ఏర్పాట్లు

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఇక సీఎం కేసీఆర్ కదన రంగలోకి దిగనున్నారు. ప్రజల్లోకి వెళ్లేందుకు జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. ఇటీవల టూర్ షెడ్యూల్ కూడా ప్రకటించారు. ఈ నెల 16న భువనగిరికి రానున్నారు. మొదటగా జనగాం జిల్లాకు వెళ్లి అక్కడి నుంచి భువనగిరి పట్టణానికి చేరుకుంటారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. బోనాలు, బతుకమ్మలు, బైక్ ర్యాలీలతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు సమాయత్తమవుతున్నారు.

### ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఐదు రోజులుగా నిత్యం జరిగే పనులను పరిశీలిస్తున్నారు. శనివారం సైతం కళాశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఒకవేళ వర్షం వస్తే సభికులకు ఇబ్బంది కలుగకుండా రెయిన్ ప్రూఫ్ టెంట్‌లను సైతం సిద్ధంగా ఉంచారు.

### స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు జనం సిద్ధం

సీఎం కేసీఆర్ సభ అంటేనే జనం తండోపతండాలుగా తరలివస్తారు. ఎన్ని పనులున్నా.. ఎంత దూరమైనా వచ్చేందుకు ఆసక్తి చూపిస్తారు. కేసీఆర్ ప్రసంగిస్తుంటే చెవులు నిక్కపొడుచుకుని వింటారు. అలాంటి కేసీఆర్ బహిరంగ సభకు భారీగా తరలివచ్చేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధమవుతున్నారు. స్వచ్ఛందంగా తరలిరావడానికి ప్లాన్ చేసుకుంటున్నారు. నియోజకవర్గం నుంచి 50వేల మందికి పైగా తరలిరానున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జనం ఇబ్బందులు పడకుండా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలోని జగదేవపూర్ రోడ్డు, రాయగిరి, భువనగిరి కోట కిందతో పాటు పలు చోట్ల పార్కింగ్ పాయింట్లు పెట్టనున్నారు.

### ఇన్‌చార్జిల నియామకం..

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసేందుకు పార్టీ ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. గ్రామానికో ఇన్‌చార్జిని నియమించింది. ఆయా ఇన్‌చార్జిలు గ్రామాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మండలాల వారీగా ప్రతినిధులతో సన్నాహక సమావేశాలు నిర్వహించారు.

### జనంలో పూర్తిగా బీఆర్ఎస్ మూడ్

ఇప్పటికే అభివృద్ధి, సంక్షేమంలో ప్రతిపక్షాలకు అందనంత దూరంలోకి బీఆర్ఎస్ దాటిపోయింది. ఏ సర్వే చూసినా గులాబీ పార్టీదే విజయమని తేల్చి పారేస్తున్నాయి. ఏ ఊరిలోకి వెళ్లినా.. ఎవరిని కదిలించినా.. గెలుపు బీఆర్ఎస్‌దే అనే మాట వినిపిస్తున్నది. అది కూడా భారీ మెజార్టీ అని చెబుతున్నారు. కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమనే దృఢ సంకల్పంతో ఉన్నారు. కారు గుర్తుకే ఓటేస్తామని ఘంటాపథంగా చెబుతున్నారు.

### మా విజయాన్ని ఎవరూ ఆపలేరు

ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నాం. సభ ఎప్పుడు జరుగుతుందా.. సీఎం కేసీఆర్ ప్రసంగం ఎప్పుడు విందామా అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మేం ప్రతిపక్షాలకు అందనంత దూరంలో ఉన్నాం. భారీ మెజార్టీతో గెలువబోతున్నాం. మా విజయాన్ని ఎవరూ ఆపలేరు.

– పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే, భువనగిరి

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

● ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 14 : ఈనెల 16న భువనగిరిలో నిర్వహించే బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని జన సమీకరణ కార్యక్రమంలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు మండలం నుంచి 8 వేల మందిని 150 వాహనాల్లో తరలిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ప్రతి ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, తడక రమేశ్, చిట్టిపోలు శ్రీనివాస్, అంకం పాండు, బత్తుల శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శులు చిలువేరు బాలనరసింహ, బంధారపు లక్ష్మణ్‌గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గునిగంటి మల్లేశంగౌడ్, సీత శ్రవణ్, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, పెద్దల చక్రపాణి, కుడికాల బలరాం, కో ఆప్షన్ సభ్యులు నరసింహ, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

### అధిక సంఖ్యలో తరలిరావాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు



వడాయిగూడెంలో మాట్లాడుతున్న జనగాం పాండు

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 14 : ఈనెల 16న భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగే బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిరావాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు జనగాం పాండు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వడాయిగూడెంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాశ్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు శెట్టి శ్రీకాంత్‌యాదవ్, బూత్ కన్వీనర్ బబ్బురి పోశెట్టిగౌడ్, బూత్ కో కన్వీనర్ చుక్కల శంకర్‌యాదవ్, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్యయాదవ్, పబ్బాల ఇస్తారి, పబ్బాల ఉప్పలయ్య, కోట వెంకయ్య, శెట్టి గోపాల్, వల్లాల బుజ్జమ్మ, నీల భారతమ్మ, గుండు బుచ్చమ్మ, బబ్బూరి అంజమ్మ, పద్మ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.